### పెరుగుతున్న ఉత్తీర్ణత శాతం!

చాలామంది విద్యార్థులు కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ (సీఎంఏ) కోర్సులో కూడా సీఏలోలాగా ఉత్తీర్ణత శాతం తక్కువ ఉంటుందని భావిస్తుంటారు. కానీ 2017 జూన్‌లో జరిగిన పరీక్ష ఫలితాల్లో.. సీఎంఏ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతా శాతం 32.36గా నమోదైంది. సీఎంఏ ఫైనల్‌లో 25.12% నమోదైంది.



# సీఎంఏలో దూసుకుపోదాం!

**సైన్స్ విభాగంలోని ప్రొఫెషనల్ కోర్సులతో సమానంగా ఆదరణ ఉన్న సీఎంఏ పరీక్షలు వచ్చే వారం జరగనున్నాయి. వీటికి జాతీయ స్థాయిలో అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఈ దశలో వారు ఎలాంటి మెలకువలు పాటించాలి? ఏయే ముఖ్యాంశాలపై దృష్టి సారించాలి.. తెలుసుకుందాం!**




## విశ్లేషణ

ఒకప్పటి ఐసీడబ్ల్యూఏ, నేటి కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ (సీఎంఏ) చదవడం అంటే విద్యార్థులు కొంత ఆందోళనకు గురయ్యేవారు. కానీ సాధారణ పరిజ్ఞానం ఉన్న విద్యార్థి కూడా సిలబస్‌ను, ప్రశ్నపత్రాలను శాస్త్రీయంగా విశ్లేషించుకొని తగిన అధ్యయన ప్రణాళికను రూపొందించుకుంటే ఉత్తీర్ణత సులభసాధ్యమే అంటున్నారు నిపుణులు.

## సీఎంఏ ఇంటర్మీడియట్

(ప్రతి పేపర్ 100 మార్కులకు)

**పేపర్-5:**

### ఫైనాన్షియల్ అకౌంటింగ్

- ఈ పేపర్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి.
- స్టడీ మెటీరియల్, స్కానర్‌లోని అన్ని లెక్కలు సాధన చేస్తే మంచిది. కొన్ని సందర్భాల్లో అలాంటివో, అవే రకమైనవో పరీక్షల్లో ఇచ్చే అవకాశముంది.
- ఈ పేపర్లో విద్యార్థి పరీక్ష రాసే విధానాన్ని బట్టి మార్కులు వచ్చే అవకాశముంది. పరీక్షలో తుది జవాబుకు మాత్రమే కాకుండా ప్రశ్నలోని అన్ని దశలకూ మార్కులుంటాయి. అందుకే వీలైనంత వివరంగా సమాధానాన్ని రాస్తే మంచిది.



**MSN మోహన్, మాస్టర్‌మైండ్స్**

**పేపర్-6:**

### లాస్, ఎథిక్స్ అండ్ గవర్నెన్స్

- యాక్ట్‌లో ఉండే నిబంధనలను క్షుణ్ణంగా చదవాలి.
- పరీక్ష రాసేటపుడు నిబంధనలు, ఉదాహరణలు, లాండ్ మార్క్ కేసులను కూడా మిళితం చేస్తే బాగుంటుంది. ఇలా చేస్తే పరీక్ష రాసే మిగతావారితో పోలిస్తే విద్యార్థి పేపర్ ప్రత్యేకంగా ఉంటుంది. దాని వల్ల మంచి మార్కులు వచ్చే అవకాశం ఉంటుంది.
- కంపెనీ లా 2013కి సంబంధించిన నిబంధనలను కూడా జాగ్రత్తగా చదవాలి. పరీక్షలకు ముందు ఆరు నెలల వరకు చేసిన సవరణలు పరీక్షల్లో వస్తాయి. వాటిపై విద్యార్థులు ఎక్కువ దృష్టిపెట్టాలి.

**పేపర్-7:**

### డైరెక్ట్ టాక్సేషన్

- ◆ అసెస్‌మెంట్ ప్రొసీజర్స్, ఇంటర్నేషనల్ టాక్సేషన్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే 25 మార్కులను సులువుగా సాధించవచ్చు.
- ◆ డిసెంబరు 2017 పరీక్షలకు 'ఫైనాన్స్ యాక్ట్ 2016' వర్తిస్తుంది (సవరణల పూర్తి సమాచారానికి icmai.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు).

**పేపర్-8:**

### కాస్ట్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్

- కాస్ట్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ రెండు విభాగాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది.
- కాస్ట్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. పరీక్షల్లో వీటిపై ప్రశ్నలు అడిగే అవకాశముంది. ఈ పేపర్‌లో థియరీకి కూడా ప్రాధాన్యమివ్వాలి.
- ముఖ్యమైన సూత్రాలు, సైడ్ హెడ్డింగ్‌లను ముందుగానే రాసి ఉంచుకుంటే పరీక్ష ముందురోజు సబ్జెక్టు మొత్తాన్ని సులువుగా పునశ్చరణ చేసుకోవడానికి వీలుంటుంది.

**పేపర్-9:**

### ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్

సెక్షన్-ఎ: ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి.. థియరీ, ప్రాబ్లమ్స్‌కు సమాన ప్రాధాన్యమివ్వాలి. ప్రాబ్లమ్స్‌కు సంబంధించి పబ్లిక్ పరీక్షల్లో తరచుగా అడిగిన మోడళ్లను అధ్యయనం చేయాలి.

- ◆ సమస్యలకు సరైన, ఆమోదయోగ్యమైన పద్ధతుల్లో సమాధానం రాయాల్సి ఉంటుంది.
- ◆ పబ్లిక్ పరీక్షల్లో ప్రత్యామ్నాయ సమాధానాలు, వర్కింగ్ నోట్స్‌ను సమాధానంలో భాగంగా రాయాలి.

సెక్షన్-బి: ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌కు సంబంధించిన నిర్వచనాలు, సైడ్ హెడ్డింగ్‌లకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి.

- ◆ సైడ్ హెడ్డింగ్‌లను గుర్తుంచుకోవడానికి నిమోనిక్ కోడ్స్ (ధారణానుకూలాలు) తయారు చేసుకుంటే సాయపడతాయి.

**పేపర్-10:**

### కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ

- స్టడీ మెటీరియల్‌లో ఉండే ఉదాహరణలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలి.
- కాస్ట్ రికార్డ్ & కాస్ట్ ఆడిట్ విభాగంపై అశ్రద్ధ తగదు. దాని నుంచి 20 మార్కులను సులువుగా సాధించవచ్చు.
- గత 3 పరీక్షలకు సంబంధించిన ఎంఆర్‌టీపీస్, ఆర్‌టీపీస్ చదివితే మంచిది.
- కాస్ట్ అకౌంట్ రికార్డ్స్, కాస్ట్ ఆడిట్ వంటి అంశాల పట్ల జాగ్రత్త వహించాలి.

**పేపర్-11:**

### ఇన్‌డైరెక్ట్ టాక్సేషన్

- ◆ భావనలు, విధానాలను అర్థం చేసుకోవాలి. స్టడీమెటీరియల్‌లోని ప్రశ్నలను సాధన చేయాలి.
- ◆ సమస్యాపూరితమైన ప్రశ్నలను సూచించిన/ వర్తించిన చట్టప్రకారం సమాధానం ఇవ్వాలి.
- ◆ డిసెంబరు 2017 పరీక్షలకు ఫైనాన్స్ యాక్ట్ 2016 వర్తిస్తుంది (సవరణల పూర్తి సమాచారానికి icmai.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు).
- ◆ సమాధానం మొదలుపెట్టే ముందు ప్రశ్నను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చదవాలి.
- ◆ విద్యార్థులు మంచి మార్కుల కోసం సర్వీస్ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ విభాగాలపై ఎక్కువ దృష్టిపెట్టాలి.
- ◆ వాల్యుయేషన్ రూల్స్, ఇంటర్నేషనల్ టాక్సేషన్, ట్రాన్స్‌ఫర్ ప్రైజింగ్ విషయాలను చూసుకోవాలి.

**పేపర్-12:**

### కంపెనీ అకౌంట్స్ అండ్ ఆడిట్

- ఈ పేపర్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి.
- షెడ్యూల్ 3 (ఫార్మాట్ ఆఫ్ బాలెన్స్‌షీట్ అండ్ ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్)పై దృష్టిపెట్టాలి, ప్రాబ్లమ్స్‌ను సాధన చేయాలి.
- ఆడిటింగ్ థియరీ సబ్జెకులో నేరుగా వచ్చే ప్రశ్నలను ముందుగానే ఊహించవచ్చు. స్కానర్‌లో ఉండే ప్రశ్నలను పరీక్షల్లో నేరుగా ఇచ్చే అవకాశం ఉంది. నిబంధనలు, వర్తించే చట్టాలు, అకౌంటింగ్ స్టాండర్డ్స్, స్టాండర్డ్స్ ఆన్ ఆడిటింగ్, విధానాలు, ప్రక్రియలపై దృష్టిసారించాలి.



### వెయిటేజీని అనుసరిస్తే మేలు

- సిలబస్‌లోని అన్ని అంశాల గురించి పూర్తి అవగాహన కల్పించుకుని, చాప్టర్ వెయిటేజీని చూసుకోవాలి. ప్రతి చాప్టర్ మొదటి పేజీలో ఈ వెయిటేజీ తాలూకు వివరాలున్నాయి. సీఎంఏ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రశ్నపత్రాన్ని తయారు చేసేటప్పుడు కచ్చితంగా ఈ వెయిటేజీని అనుసరిస్తారు. ప్రతి విద్యార్థీ ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి. అలా తయారు చేసుకునేప్పుడు ఆ చాప్టర్‌కున్న వెయిటేజీని పరిగణనలోకి తీసుకోవాలి.
- ఇంతకు ముందులా ప్రతి పేపర్‌లోనూ అంశాలవారీగా కాకుండా విభాగాలవారీగా వెయిటేజీ ఉండేలా మార్పు చేశారు. కాబట్టి ప్రతి విద్యార్థీ ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశించిన సబ్జెక్టుల్లోనే సన్నద్ధమవడం మానుకోవాలి. ప్రతి అంశంపై వారికి అవగాహన తప్పనిసరి.
- విద్యార్థి గడిచిన రెండు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూలంకషంగా విశ్లేషించుకోవాలి. ప్రతి పరీక్షలో ఎలాంటి ప్రశ్నలను అడుగుతున్నారో (ఆబ్జెక్టివ్/ డిస్క్రిప్టివ్/ ప్రాక్టికల్...) విశ్లేషించుకుని తదనుగుణంగా సన్నద్ధం కావాలి. ఈవిధంగా చేయడం వల్ల ప్రశ్నపత్రాల తీరును ముందుగానే విశ్లేషించుకోవచ్చు.
- స్కానర్‌ను (గత ప్రశ్నపత్రాలు) విశ్లేషించుకోవడానికి తగిన సమయాన్ని కేటాయించుకోవాలి.
- ఆర్‌టీపీ (రివిజన్ టెస్ట్ పేపర్)-2 అటెంప్ట్స్, ఎంటీపీస్ (మోడల్ టెస్ట్ పేపర్స్), పీటీపీస్ (ప్రాక్టీస్ టెస్ట్ పేపర్స్)ను తప్పకుండా పునశ్చరణ చేసుకోవాలి. కచ్చితంగా ఇలా చేస్తే కనీసం 60% మార్కులను పొందవచ్చు (వీటిని వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు).
- సన్నద్ధత సమయంలో తప్పకుండా ప్రతి అంశానికీ ప్రాముఖ్యమివ్వాలి. అన్ని అంశాలూ పునశ్చరణ సమయంలో చేయగలిగారో లేదో చూసుకోవాలి.
- పరీక్షకు ముందు సీఎంఏ ఇన్‌స్టిట్యూట్ వారి మెటీరియల్ ప్రశ్నలు, కంపోడియం, గత 3 పరీక్షల ఆర్‌టీపీస్, ఎంటీపీస్‌లను కనీసం ఒక్కసారైనా చదవడం మంచిది.

---

## సాఫ్ట్‌వేర్, లెక్చరర్ ఉద్యోగాలు మినహా..



**?** ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తిచేశాను. సాఫ్ట్‌వేర్, లెక్చరర్ ఉద్యోగాలు మినహా నాకున్న అవకాశాలేంటి? **- టి. శిరీష**

**జ:** మీ ప్రశ్నను చూస్తే మీకు ఇష్టంలేని రంగంలో చదువు కొనసాగించారేమో అనిపిస్తోంది. సాధారణంగా కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలోనే స్థిరపడాలని కోరుకుంటారు. వేరే వాటి గురించి అడుగుతున్నారు కాబట్టి, మీరు బ్యాంకింగ్ రంగాన్ని ప్రయత్నించవచ్చు. అలాగే, ఎస్ఎస్‌సీ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడవచ్చు. నేర పరిశోధనపై ఆసక్తి, చాకచక్యం, సమయస్ఫూర్తి ఉంటే సీబీఐ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చు. సమాజసేవ పట్ల ఆసక్తి ఉంటే యూపీఎస్‌సీ పరీక్షలు రాసి, సివిల్స్ సాధించవచ్చు. వ్యాపారం పట్ల ఆసక్తి ఉంటే. . నలుగురికి ఉపాధిని కల్పించినవారూ అవుతారు. ముందుగా మీకు ఆసక్తి దేనిలో ఉందో ఆ రంగాన్ని ఎంచుకుని దానిలో నైపుణ్యాన్ని సాధించండి. ఉద్యోగావకాశాలు వాటంతటవే కనిపిస్తాయి.

## అదనంగా ఏ కోర్సులు?

**? ఫైనాన్స్, మార్కెటింగ్ స్పెషలైజేషన్లలో ఎంబీఏ పూర్తిచేశాను. అదనంగా కోర్సులు చేద్దామనుకుంటున్నాను. ఏవి మేలు? - కె. అశ్విని**

**జ:** ముందుగా ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకోండి. మీకు ఫైనాన్స్ రంగంలోని స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీవైపు మొగ్గు ఉంటే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వారు అందిస్తున్న ఎన్‌సీఎఫ్ఎం కోర్సులను ఎంచుకుని, పూర్తిచేయవచ్చు. బ్యాంకింగ్ రంగంలో ఆసక్తి ఉంటే డిప్లొమా లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కోర్సులను ఎంచుకోవచ్చు.



మార్కెటింగ్‌లో అయితే.. డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మార్కెటింగ్, ఎస్ఈఓ, బ్రాండ్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులను ఎంచుకోవచ్చు. అంకెలు, సమస్య సాధన, మేథమేటిక్స్‌లో చురుకుదనం ఉంటే అనలిటిక్స్ కోర్సులను ఎంచుకుని ఆర్ పైథాన్ వంటి సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను ఎంచుకోవచ్చు.

మీకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని, తరువాత మీకు ఆసక్తి ఉన్న కోర్సులను ఎంచుకోండి. వివిధ MOOC's (మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్) కోసం edx.org, courseera.com వెబ్‌సైట్లను సందర్శించండి.

● **ప్రొ. బి. రాజశేఖర్,** కెరియర్ కౌన్సెలర్

---

**తాజా ఇంటర్న్‌షిప్స్**

# రిసెర్చ్ అనలిస్ట్‌గా...

**››› రిసెర్చ్ ఇవాంజెలిజమ్**
సంస్థ: Sciensation Society
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.6000- రూ.10,000
లింకు: internshala.com/i/7346
గడువు: డిసెంబరు 14, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

**››› హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్)**
సంస్థ: Next Education India
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.7500- రూ.8500
లింకు: internshala.com/i/7347
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: ఎంఎస్ ఆఫీస్ నైపుణ్యాలు ఉన్నవారు.

**››› మొబైల్ ఆప్ డెవలప్‌మెంట్**
సంస్థ: Acre2feet
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.20,000
లింకు: internshala.com/i/7348
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: జావా, లైనక్స్, సీ, సీ++ ప్రోగ్రామింగ్, ఆండ్రాయిడ్ నైపుణ్యాలు ఉన్నవారు.



**››› ఆపరేషన్స్**
సంస్థ: HungerBox
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.14,000
లింకు: internshala.com/i/7349
గడువు: డిసెంబరు 12, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

**››› రిసెర్చ్ అనలిస్ట్**
సంస్థ: Cogniz Capital
ప్రదేశం: సికింద్రాబాద్, హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.7000
లింకు: internshala.com/i/7350
గడువు: డిసెంబరు 12, 2017
అర్హత: ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ ఎక్సెల్, ఆంగ్ల భాషా నైపుణ్యాలు ఉన్నవారు.

**››› బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)**
సంస్థ: Atco Interiors
ప్రదేశం: హైదరాబాద్, బెంగళూరు
స్టైపెండ్: నెలకు రూ.8000- రూ.15,000
లింకు: internshala.com/i/7351
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

**››› గ్రాఫిక్ డిజైన్**
సంస్థ: PDA TradeFairs
ప్రదేశం: బెంగళూరు
స్టైపెండ్: నెలకు రూ.15,000
లింకు: internshala.com/i/7352
గడువు: డిసెంబరు 14, 2017
అర్హత: హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్ నైపుణ్యాలు ఉన్నవారు.

---

## నోటీస్ బోర్డు

**ప్రభుత్వ ఉద్యోగాలు**

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు: 13
జూనియర్ అసిస్టెంట్: 01 ▌ టైపిస్ట్: 03 ▌ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్: 01 ▌ ఫిషర్‌మెన్: 01 ▌ ఆఫీస్ సబార్డినేట్: 07
**అర్హత:** పోస్టుల వారీగా డిగ్రీ, 10వ తరగతి, 7వ తరగతి.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
**చివరి తేది:** 20.12.2017
**వెబ్‌సైట్:** http://kmnrdw.cgg.gov.in

### రాయలసీమ యూనివర్సిటీ

**అసిస్టెంట్ ప్రొఫెసర్:** 39 పోస్టులు **అర్హత:** నిబంధనల ప్రకారం.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
**చివరితేది:** 26.12.2017
**వెబ్‌సైట్:** http://ruk.ac.in

### నిట్ వరంగల్

**పోస్టు:** ▌ అడ్‌హక్ ఫ్యాకల్టీ ▌ అడ్‌హక్ ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్స్
**అర్హత:** నిబంధనల ప్రకారం.
**దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు స్కానింగ్ కాపీని పంపాలి.
**చివరితేది:** 10.12.2017
**ఇంటర్వ్యూ తేది:** 14, 15.12.2017
**వెబ్‌సైట్:** https://www.nitw.ac.in

**వాక్ ఇన్ ఇంటర్వ్యూ**

### ఈఎస్ఐ కార్పొరేషన్, ఢిల్లీ

▌ సీనియర్ రెసిడెంట్స్: 13 ▌ ఫుల్/ పార్ట్ టైమ్ స్పెషలిస్ట్: 02
**అర్హత:** ఎంబీబీఎస్‌తో పాటు సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా ఉండాలి.
**వాక్ఇన్ తేది:** 12.12.2017
**వెబ్‌సైట్:** http://www.esic.nic.in

### పీజేఎస్ఏయూ, హైదరాబాద్

సీనియర్ రిసెర్చ్‌ఫెలో: 01
**అర్హత:** ఎంఎస్సీ (అగ్రి) ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ, బయోటెక్నాలజీ (లేదా) మాస్టర్ డిగ్రీ, నెట్ అర్హత ఉండాలి.
**వాక్ఇన్ తేది:** 11.12.2017
**వెబ్‌సైట్:** http://www.pjtsau.ac.in

### ఆంధ్రా యూనివర్సిటీ

**పోస్టు:** ప్రాజెక్ట్‌ఫెలో: 01
**అర్హత:** 55 శాతం మార్కులతో ఎంఈ/ ఎంటెక్
**దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా **వాక్ఇన్ తేది:** 08.12.2017
www.andhrauniversity.edu.in

### కొంకణ్ రైల్వే

సీనియర్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్
**పోస్టుల సంఖ్య:** 14
**పోస్టులు:** సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 08
జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 06
**అర్హత:** ఇంజినీరింగ్ డిగ్రీ (సివిల్). **వాక్ఇన్ తేది:** 13.12.2017
**వెబ్‌సైట్:** http://www.konkanrailway.com

**ప్రవేశాలు**

### సంబల్‌పూర్ యూనివర్సిటీ

పీహెచ్‌డీ ప్రోగ్రామ్
**అర్హత:** మాస్టర్స్ డిగ్రీ
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
**చివరితేది:** 10.12.2017
**వెబ్‌సైట్:** http://www.suniv.ac.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు.